LVPEI
So that all may see
LV Prasad Eye Institute

# అనుభవం...

జూలై 2019

## తన ఫెల్లోషిప్ అనుభవాన్ని పంచుకున్న శామ్యూల్



ఇటీవల ఎల్వీపిఇఐ ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్‌లో సబ్-సహారా ఆఫ్రికానుంచి నలుగురు ఆప్టోమెట్రిస్టులు మూడునెలల స్వల్పకాల ఫెల్లోషిప్ చేయడానికి వచ్చారు. వైద్య సంరక్షణ, పరిశోధన, సామాజిక విస్తరణ మరియు శిక్షణలతో సహా దృష్టిమాంద్య సేవల వివిధ అంశాలను వారికి పరిచయం చేసారు.



ఫెల్లోలలో ఒకరు, నైజీరియాలోని అబియా స్టేట్ యూనివర్సిటీలో ఆప్టోమెట్రీ అధ్యాపకుడిగా పనిచేస్తున్న డా శామ్యూల్ ఎన్క్వుక్యూబా ఇప్పుడు లైబీరియాలో దృష్టిమాంద్య మరియు పునరావాస సేవలను ప్రారంభించే అవకాశాన్ని అన్వేషించడానికి చాలా ఉత్సుకతతో ఉన్నారు. ఆయన మాటలలో: "ఎల్వీపిఇఐలో మేమందరం చూసిన ప్రావీణ్యత, మౌలిక వసతులు మరియు సేవా-వితరణ నమూనాలు మాకు ఒక గొప్ప అవగాహననిచ్చాయి. దృష్టిమాంద్య రంగంలో నాకున్న ప్రత్యేక నైపుణ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, లైబీరియాలో అత్యంతావశ్యకమైన ఈ సేవను అమలుచేయగల మార్గాన్ని అన్వేషించదలచుకున్నాను. నా స్వస్థలమైన నైజీరియా భౌగోళిక సామీప్యతవలన నా దేశాంతరంలో దృష్టి సమస్యలున్న ప్రజల ప్రయోజనానికి ఎల్వీపిఇఐలో నేను నేర్చుకున్న సేవలను విస్తరించడం సాధ్యమవుతుందని నేను ఆశిస్తున్నాను."

ఇది ఒక నిరంతరంగా కొనసాగే సహకారం, ఫెల్లోలకు మార్గదర్శక మద్దతును ఎల్వీపిఇఐ కొనసాగిస్తూనే ఉంటుంది.

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, భుబనేశ్వర్ సిబ్బంది మరియు డాక్టర్లందరికీ, మీరందిస్తున్న అద్భుతమైన సేవలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలను అందజేస్తున్నాను. నేను ఎన్నో చోట్లకు వెళ్ళాను కానీ ఇక్కడ సిబ్బందిలో చూసినటువంటి కారుణ్య భావం ఇంకెక్కడా చూడలేదు. మీ ఓర్పు, అంకితభావం మరియు క్రమబద్ధమైన వైఖరి నన్ను మంత్రముగ్ధురాలిని చేసింది. మా అత్తగారిని చక్కగా చూసిన డా శ్రీకాంత్ కుమార్ సాహుకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక తల్లిని కొడుకు తీసుకువచ్చినట్లు ఆవిడ చెయ్యి పట్టుకుని ఆయన బయటకు తీసుకువచ్చినప్పుడు నేను ప్రభావితమయ్యాను. నా కంటిపరీక్ష సమయమంతా ఎంతోబాగా నాకు మార్గదర్శకత్వం చేసినందుకు డా నిబేదితా సాహూకు కూడా నా ధన్యవాదాలు. ఈ చక్కని సేవను కొనసాగించండి.

శ్రీమతి మౌసుమి దాస్

మాకు మద్దతునివ్వండి




మీ విరాళం ప్రతి 100లో 95 పేదలకు సేవలనందించడానికి నేరుగా ఉపయోగించబడుతుంది.